రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారు వ్రాసిన వ్యాసం:

# బాలి మంత్రుల స్థాయి చర్చలు – భారత దేశం లబ్ది పొందిందా?

**-అరుణ్ జైట్లీ**

రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు

బాలీలో జరిగిన (ప్రపంచ వ్యాపార సంస్థ లేక డబ్లు.టి.ఒ.) మంత్రుల స్థాయి చర్చలు అతి ముఖ్యమైన, మన దేశంలో మిలియన్ల మంది పేదలకు సంబంధించిన, ఆహార భద్రత విషయంపై ఒక మధ్యస్థ ప్రతిపాదనను ఆమోదించింది. ఈ విధానం వచ్చే నాలుగేండ్లు ఉనికిలో ఉండగా, పూర్తి స్థాయి విధానాన్ని రూపొందిస్తామని హామీ ఇచ్చారు. అలా, అభివృద్ధి చెందుతున్న దేశాలు వారికి అత్యవసరమైన వ్యాపార సౌలభ్య ఒప్పందంలో భాగంగా వేసిన ఎర అయిన 'శాంతి ప్రతిపాదన'ను భారత దేశం ఒప్పుకోన్నది.

భారత రాయబారులు బాలికి బయలుదేరక ముందు, మన ఆహార భద్రతా విధానంలో ఎటువంటి సడలింపు ఉండదని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆ సమావేశాల్లో దానికి వ్యతిరేకంగా ప్రవర్తించింది. ఈ ఒప్పందం తరువాత మన ఆహార భద్రతా విధానంలో డబ్లు.టి.ఒ. చొరబాటుకు తావిస్తున్నది. డబ్లు.టి.ఒ. పేర్కొన్న కఠినమైన నిబంధనల వలన మన విధానాలపై పెద్ద ఎత్తున తనిఖీలు జరుగుతాయి. దానివలన మన ఆహార నిల్వలను తగ్గించమని బయట నుండి వత్తిళ్ళు వస్తాయి.

"ఉల్లంఘనలు/భద్రతలు" అనే అంశంలోని క్లాసు 4 క్రింద ఇలా వ్రాసి ఉన్నది, "ఒక అభివృద్ధి చెందుతున్న సభ్య దేశంలో ఉన్న పథకాన్ని పారాగ్రాఫ్ 2 క్రిందికి తెస్తే, వారు అటువంటి పథకాని కొరకు సేకరించే నిల్వలు వ్యాపార లావాదేవీలకు భంగం కలిగించరాదు, లేక ఇతర సభ్యుల ఆహార భద్రతను దెబ్బ తీయరాదు." ఈ అంశం చూస్తేనే కొంత దుర్మార్గమైనది అనిపిస్తున్నది, ముఖ్యంగా భారత దేశంకు వ్యతిరేకంగా ఉన్నది. ఇతర అంశాలతో కలిపి భారత దేశంలో ఎవరు పేదవారు అనే అంశం, పేదలకు ఎంత పౌష్టికాహారం కల్పించాలి, దానికి ఎంత రాయితీలు కల్పించాలి అనే అంశాలు కూడా దాని పరిధిలోకి వస్తాయి. ఈ విషయాలపైనే ఇటీవల భారత పార్లమెంటు ఇరువైపుల వారి సహకారంతో ఒక చట్టాన్ని తీసుకొచ్చింది. ఇప్పుడు బాలి ఒప్పందం క్రింద భారత ప్రభుత్వం పార్లమెంటులో నిర్ణయించిన పలు అంశాలపై అంతర్జాతీయ చొరబాతుకు స్థానం కల్పించింది.

ఆ ఒప్పందంలోని క్లాస్ 6 క్రింద మన ఆహార నిల్వల నిర్వహణ విషయంను గురించి ఇతర సభ్యులు అడిగినప్పుడల్లా చర్చించాలి. దాని వలన, అంతర్జాతీయ భద్రత బాధ్యతను భారత దేశం తన నేత్తికెక్కించు కొన్నది.

ఒకే వైపు మన ఆహార భద్రత పథక అమలుకు ఎటువంటి అంతరాయం కలుగకుండా చూస్తామని చెబుతూనే, ఈ ఒప్పందంలో డబ్లు.టి.ఒ. సభ్యులకు తనిఖీ చేసేందుకు, పథకం యొక్క పరిధిని తగ్గించే వత్తిడి చేయడానికి అంతులేని అధికారాలను కట్టబెడుతున్నది. మన దేశ రైతులకు, పేదలకు ఎటువంటి హక్కులు ఉండాలి అనే విషయాల్లో తుదినిర్ణయం ఇకపై భారత పార్లమెంటుది కాదు. దానిని ప్రపంచంలోని ఇతర దేశాల ఆలోచనలు నిర్దేశిస్తాయి.

రాయితీలను ప్రస్తుత ధరలలో లెక్కించాలని భారత దేశం ప్రతిపాదించినప్పటికీ, దానిపై ఆమోదం దొరకలేదు. ఆ విధంగా రాయితీలను 1986-88లో ఉన్న ధరల ఆధారంగా లెక్కించడం జరుగుతుంది. దీనివలన ప్రస్తుత రాయితీల పరిమితి క్రుసిస్తుంది.

మన దేశ ప్రజల ఆహార హక్కును కోల్పోయినందుకుగాను మనకు ఒరిగినది ఏమిటి? వ్యాపార సౌలభ్యంపై ఒప్పందాన్ని పెరుగుతున్న దేశాలు పదేపదే కోరుతున్నాయి. వారి సరకులు సులువుగా విదేశాలకు చేరేందుకు కావలసిన వసతులను, అవసరమైన కస్టమ్స్ విధానాలను కోరుతున్నాయి. అంతర్జాతీయ వ్యాపారంలో భారత వాటా 1.6% మాత్రమే. మన దేశ వ్యాపారంను మెరుగైన స్థాయికి పెంచడానికి మరిన్ని సౌలభ్యాలు అవసరం. ఈ వ్యాపార ఒప్పందాలు మనకంటే ముందుగా ప్రపంచ వ్యాపారంలో 80% వాటా కలిగిన అభివృద్ధిచెందిన దేశాలకు అవసరం. ఈ ఒప్పందంపై సంతకం చేసేప్పుడు దానికి తిరుగు ఫలితాన్ని ఆశించే అవకాశం భారత దేశానికి ఉండెను. దానిని మనము సరిగ్గా వినియోగించుకోలేదు. పుండు మీద కారం చల్లిన చందంగా, ఒక వైపు అభివృద్ధి చెందుతున్న దేశాలు వ్యాపార సౌలభ్యం ఒప్పందానికి కట్టుబడి ఉండాల్సి వస్తే, మరో వైపు ఆర్థిక, సాంకేతిక వనరులను కల్పించడం అభివృద్ధి చెందిన దేశాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తున్నది.

రాయితీల వలన అంతర్జాతీయ వ్యాపార రంగంలో నేలేకొన్న ఒడుదుడుకులను రూపుమాపి, సమానమైన వ్యాపార వ్యవస్థను ఏర్పరచడానికి డబ్లు.టి.ఒ. దోహా చర్చల ప్రవృత్తిని ప్రారంభించింది. అందరు సభ్యులూ వారి ఆశయాలను పెంపొందించుకోవాలని సూచించింది. 'ఒకే ఒక ఆశయంతో', అంటే వారి విదేశీ వ్యాపార ఆశయాలను సాధించుకొనే దిశగా అందరూ పయనించడానికి ఒప్పందం చేయాలని కోరింది. ప్రతిసారీ చర్చలు విఫలం అవడానికిగల కారణం, అభివృద్ధి చెందిన దేశాలు వారి దేశాలలో కొనసాగిస్తున్న వ్యవసాయ పరమైన రాయితీలను తగ్గించే విషయంలో కాళ్లీడ్చడంతో జరిగింది. ఇప్పుడు పాశ్చాత్య దేశాలు వారి పెద్ద మొత్తం రాయితీలను తగ్గించక పోవడంతో, ఆ 'ఒకే ఆశయం' అనే ఆలోచనకు తిలోదకాలు ఇచ్చారు.

అందువలన, అభివృద్ధి చెందుతున్న దేశాలకు తమ సరకులను చేర్చేందుకు కావలసిన సౌకర్యాలకు సంబందంచిన సౌలభ్యాలపై ఒప్పందాన్ని ముందుకు నెడుతున్నారు. అంటే వారికి వారి రాయితీలను కొనసాగిస్తూనే, వ్యాపార సౌకర్యాలను మాత్రం పొందుతున్నారు. భారత దేశం తమ ఆహార భద్రతా పధకాన్ని ఎ.ఒ.ఎ. పరిదిలోనుండి పూర్తిగా తప్పించాలని సవాలు చేసి ఉండవలసింది. శాంతి ఒప్పందానికి సంతకం పెట్టడం ద్వారా భారత దేశం తాము ఆహార భద్రతపై పూర్తి వేసలుబటును కోరే హక్కును ఎప్పటికీ కోల్పోయింది.

సెయింట్ గాల్లెన్ స్విట్జర్లాండు విశ్వవిద్యాలయం యొక్క సైమన్ ఎవేనేట్ అనే అంతర్జాతీయ వ్యాపార విషయాల ప్రొఫెసర్ సరిగ్గా ఇలా చెప్పారు: “ఆహార భద్రత అనే అంశం 1984 ప్రతిపాదనలలో లేనిది. జార్జి వోర్వెల్ దీనిని గొప్పగా భావించేవారు.” నిజానికి, కొందరు ఇతరులకంటే ఎక్కువ సమానమైన వారు.

*(డిసెంబరు 14, 2013 నాడు విడుదల చేసినది)*

***